# రామదాసు హుషారుగా రిక్షా తొక్కుకుంటూ గంట గణగణ మోగించుకుంటూ ముందుకు సాగిపోతున్నాడు.

## అతనేం జనసమ్మర్ధమైన రోడ్డు మీంచి పోవక పోయినా అతని ఆనందానికి చిహ్నంగా గంట మోగించుకుంటున్నాడు.

మొదటి ఆట సినిమా వదిలేయడం, రెండో ఆట మొదలు పెట్టడం అయింది. సుమారు రాత్రి పదిన్నర దాటింది.

'రిక్షా వస్తావా' అంటూ యిద్దరు ముగ్గురు అడిగినా దాసు 'రాదండి– రాదండి' అని తాళయుక్తంగా చెప్పుకుంటూ దూసుకు పోతున్నాడు

లక్ష్మి టాకీసులోంచి సినిమా మాటలు గట్టిగా బయటి రోడ్డు మీదికి వినిపిస్తున్నాయి

'ఏ! కులటా! నీ ముఖం నాకు చూపించకు పో బయటికి పో' అంటూ అరుస్తోంది పురుష కంఠం

దాసు ఆ చిత్రం చిన్నప్పుడే చూశాడు. సన్నివేశం

తగ్గని బేరం రూపాయిన్నరకే వెళ్లాడు కాని ఆయమ్మ బండిలో కాలెట్టిన లగాయితూ ఎన్ని బేరాలు తొక్కాడు! అదేమిటో ఎక్కిన వాళ్లంతా తనెంత అడిగితే అంతా యిచ్చేశారు ఒక్కొక్కసారి తను మరీ పిలాసాగా ఎక్కువే అడిగినా అది యిచ్చేసి

## దీపావళి కథలపోటీలో రు.650/- బహుమతి పొందిన కథ

# దేవమ్మ

గుర్తొచ్చింది నిట్టూర్చాడు ఆడపిల్లంటే మగాడికి ఎంత లోకువ అనుకున్నాడు అంతలోనే మళ్లీ తన వుత్సాహంలో పడిపోయాడు మనసంతా ఆనందంతో ఊరకలు వెయ్యడం మొదలు పెట్టింది

అతను ప్రొద్దుట ఆరున్నరకి రిక్షా తీసుకుని యింట్లోంచి బయట కొచ్చాడు సొంతబండి కావటంవల్ల అద్దె కట్టే బాధలేదు రెండింటికో, నాలుగింటికో షావుకారికి 'బండి' అప్పగించాలనే బెంగలేదు–

అతనికి ఆ రోజు తనకి పరిచిన అదృష్టదేవత గుర్తొస్తోంది పొద్దున్నే తన రిక్షా ఎక్కినామె అతనికి పదేపదే గుర్తొస్తోంది అచ్చంగా ఆమె ఆకాశంలోంచి దిగివచ్చిన దేవతలాగా వుంది అప్పుడే విరిసిన ముద్దమందార పుష్పంలా తెల్లని బట్టల్లో స్వచ్ఛంగా అందంగా వుంది.

నిజానికి బోణి బేరం కదాని రెండు రూపాయలకి

ఎక్కారు మధ్యాహ్నం కూడు తినేందుకు కూడా టైము దొరకలేదు బజ్జీలు తిని టీ తాగాడు – సాయంత్రం ఆరుగంటలకి రెండు జొన్న రొట్టెలు కొనుక్కుని తిన్నాడు నిజానికి కడుపులో ఆకలికంటె ఆనందం ఎక్కువగా వుంది. యాభైమూడు రూపాయలు వచ్చాయి మూడు రూపాయలు పెట్టి కరకజం కొని జేబులో పెట్టాడు యింట్లో ఆడదీవేళ గుమ్మెత్తిపోవాలి

దాసుకి చిన్నప్పటినుంచి బోణి అనేది ఎంతో నమ్మకం బోణి మంచిదయితే విశ్రాంతి వుండదు లక్ష్మి ఘల్లు ఘల్లుమంటూ వస్తుంది ఒక్కొక్క ముదనష్టపు బోణిపడిన రోజున ఎక్కడికెళ్లినా దరిద్రమే– ఇది దాసు నమ్మకం

అందుకే దాసుకివేళ తెల్లబట్టల దేవమ్మ బాగా గుర్తొస్తోంది ఆమె స్కూలుకి బయలుదేరేవేళ చూసి పడిపైసలైనా ఆమెని తన రిక్షాలో

ఎక్కించుకుని తీసుకుపోవాలి ఆమె కాలు మోపింది చాలు. అదే పదివేలు

* * *

మరిసటిరోజూ ఆపై రోజూ కూడా దేవమ్మని టైముకి పట్టుకోలేకపోయాడు ఆమె ముందే వెళ్లిపోయిందో, మరేమైందో తెలియదుగాని అతనికామె తటస్థపడలేదు దానికి తగ్గట్టుగా అతనికా రెండు రోజులూ బేరాల్లేవు పన్నెండు రూపాయలు రావటం గగనమైంది

దేవమ్మ బోణి మీద అతనికి మోజు మరీ ఎక్కువైపోయింది మూడోరోజు అతను తెలతెలవారుతుండగానే బయలుదేరి రోడ్డు మొగసాల నిలబడ్డాడు దూరంగా ఆమె కనిపించగానే అతనికి సాక్షాత్తు అదృష్టదేవత కదిలి వస్తున్నట్లనిపించింది ఆమె పక్కన హుందాగా నిండుగా వున్నాయన్ను చూసి బాబుగారు అనుకుని బండితీసి వుత్సాహంగా ఎదురెళ్లాడు

తీరా దగ్గర కెళ్లాక తెలిసింది ఆమెందుకో చాలా కోపంగా వుంది ధుమ ధుమ లాడుతూ రిక్షా ఎక్కింది అతని ముఖం అశాంతిగా ముభావంగా వుంది అతనూ ఎక్కాడు– దాసులో ఉత్సాహం చచ్చిపోయింది తెల్లని మల్లె పువ్వులాంటి బట్టలో వున్న దేవమ్మ చిరచిరలాడుతుంటే ఎలాగో అయింది బండి వేగాన్ని పుచ్చుకుంది

బాబుగారు మాత్రం ఆమెని సముదాయించే ధోరణిలో నెమ్మదిగా మొదలుపెట్టాడు

'ప్రతి చిన్న విషయానికి నువ్విలా కోపగించుకుంటే ఎలా' ఆమె గయ్యిమని లేచింది

'నా ఖర్మం పట్టింది నా యిష్టం వచ్చినట్లు నేనుంటాను నాకు మీరేం పెట్టి పోషించటంలేదు నా అన్నం నే తింటున్నా నా యిష్టం వచ్చినట్లుంటాను' ఆమె గొంతులో ధ్వనించిన చీత్కారానికి బాబుగారెలా బాధ పడ్డాడో గాని దాసు మాత్రం విలవిల్లాడిపోయాడు దేవమ్మ.

మాట్లాడే పద్ధతి దాసుకెంత మాత్రం నచ్చలేదు నెమ్మదిగా బాబుగారన్న మాటలకి మళ్లీ గొంతు పెంచుకుంది

'మీ హద్దుల్లో మీరుండండి నాకెం

చెప్పక్కరలేదు మిమ్మల్ని కట్టుకున్నందుకు నా ముఖాన ఏ సుఖమూ లేదు ఎంతసేపూ మీ వాళ్ళూ మీ గోలే అంటూ అతన్ని మరింత ఈసడించింది విదిలించి పారేసింది ఆమెగొంతు రోడ్డుమీద పోయేవారు కొందరు ఆశ్చర్యంగా విని ముందు కెళ్ళిపోయారు

దాసుకి వొళ్ళుమండిపోయింది దేవమ్మ యిలా మాట్లాడ్డం అతని కెంతో అవమానమనిపించింది బాబుగారు గంటుముఖం పెట్టుకుని చూస్తుం వుంటారని చూడకుండానే గ్రహించాడు దాసు ఓరకంటితో చూడనూ చూశాడు ఇద్దరూ ఎడముఖం పెడముఖం పెట్టుకుని కూర్చున్నారు మాటల బట్టి చూస్తే అమ్మగారిదే తప్పనిపించింది దాసుకి భార్యాభర్తలన్నాక పోట్లాటలూ తప్పవు పొంగి పోవడాలూ తప్పవు అయినా పెళ్ళాం మిలా తన పారేయ కూడదనిపించిందతనికి

రిక్షా ఆగింది ఆమె పురికినట్లు దిగి స్కూల్లో కెళ్ళిపోయింది బాబుగారు మాత్రం తమ్ములిచ్చి అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళిపోయారు

పూర్తిగా గొడవేమిటో తెలీకపోయినా దేవమ్మ అలా మాట్లాడ కూడదనిపించింది దాసుకి – అదే తనైతే నగపాయితిని తన్నేసేవాడు నిజంగా బాబు శాంతమూర్తే అనుకున్నాడు–

ఆ రోజు కూడా దాసుకి డబ్బులు గలగల రాలాయి

రాత్రి వేడి వేడి అన్నంలో వుల్లికారం కలుపుకుని అన్నంతింటూ మర్గతో సినిమా కథలాగా యిదంతా



# దేవమ్మ

చెప్పాడు దాసు

ఏంటయ్యా? అట్టాగంటావు? ఎంత బాధైందో – లేబోతే ఆయమ్మ అంతలేసి మాటలంటుందా అంది దుర్గ

మనకేటి తెలీదనుకో అయినా అంతలేసి మాటలనకొడదే దుర్గా 'అంతదలపరిస్తే ఏం బాగుంటుంది' అన్నాడు

అవునూ! నిజమే ఆమెగారు సంపాదించుకుంటా వుంది దరిజాగా బతుకుతావుంది అందుకనలా అంది అంటూ సమర్థించింది దుర్గ

ఎన్నైనా చెప్పు నేనైతే నాలుగంటి చీ వాడ్ని సంపాదిస్తే మాత్రం సచ్చినట్టు పడుండాలి పెళ్లాపంటే అన్నాడు అతని మాటల్లో కొంటితనం ధ్వనించింది

ఎందుకు పడుండాలయ్యా? నాలుగు తన్నిసూతు నేసుంటానేమో సూద్దువుగానీ అంది

నువ్వలాంటమాట లెన్నడైనా అన్నావా అన్నాడు దుర్గ పొంగిపోయింది

సాల్లేవయ్యా! ఆయన్ని సదువుకున్నోళ్ల గొడవలు ఆళ్లే సూసుకుంటారు అంది సర్దిచెప్తున్నట్లు

దాసు నవ్వాడు ఆళ్లే సూసుకోక మనం సూస్తామా ఏంటి? అన్నాడు

దుర్గేం మాట్లాడలేదు

ఎద్దైనా ఆయమ్మ కాలెట్టిందంటే బండిలో ఆ రోజు కాసులు రాలాల్సిందే అన్నాడు ఆవులిస్తూ

ఎవురి పిచ్చి ఆరికానందం అని ముక్తాయించింది

★ ★ ★

ఆ తర్వాత దేవమ్మ దాసు రిక్షా రెండు మూడు సార్లెక్కింది ఓసారి ముచ్చటగా ఇద్దరే పిల్లల్ని తీసుకు నెక్కింది మరోసారి మొగుడితో ఎక్కింది రిక్షా నడిచినంతసేపు కొట్లాట జరుగుతూనే వుంది బాబుగారు బ్రతిమాలుతూనే వున్నాడు ఆయమ్మ రెచ్చిపోతూనే వుంది దాసుకి వొళ్లు మండిపోతూనే వుంది'–

అయితే ఆరోజు కాసులు మాత్రం బాగా రాలాయి

★ ★ ★

ఆరోజు డిశంబరు ముప్పైఒకటి పొద్దుటనుండి ఒకటే వాన కురిసి కురిసి సాయంత్రం నాలుగ్గంటలకి ఆకాశం తెరిపిన పడింది ప్రజల్లో వుత్సాహం మేల్కొంది కొత్త సంవత్సరానికి ఆహ్వానం పాత సంవత్సరానికి వీడ్కోలు – పార్టీలు – హడావిడి అన్నీ ఈ వర్షంలో కొట్టుకుపోయాయని బెంగపెట్టేసుకున్న రసజ్ఞులందరికి ప్రాణాలు లేచి వచ్చాయి

పొద్దుటనుండి వానతో విసిగిపోయిన దాసు ఆనందంగా బండితీశాడు ఆరోజు రాత్రి హడావిడి వుంటుంది నాలుగు బేరాలు తగిలితే వుషారుగా వుంటుందని బయలుదేరాడు

ఇయ్యాల రాత్రంతా రాను తెల్లారొస్తా తలుపేసుకు పడుకో అని యింట్లో చెప్పేసి మరీ బయలుదేరాడు దాసు

చీకటి పడిన కొద్దీ జనసంచారం పెరుగుతోంది న్యూయియర్ కేక్స్ క్షణాలమీద అమర్చారు బ్యాకరీలవారు బారులన్నీ బాహాటంగా సన్నాహాలు మొదలు పెట్టాయి బ్రాందీ షాపుల్లో దీపాలు వెలిగాయి

ఆ మారు మూల సందులో ఎవరో కాలేజీ కుర్రాళ్లని దింప వస్తున్నాడు దాసు అప్పుడు రాత్రి పది దాటింది దూరంగా దీపస్తంభంకి ఎదంగా రెండు ఆకారాలు నిలబడి వున్నాయి ఒకరి కొకరు దగ్గరగా, ఏదో గుసగుసలాడు కుంటున్నట్లు మాటలు దాసు ముందుకు పోబోయి నెమ్మదిగా బండి ఆపాడు

వస్తావా రిక్షా అన్న మాటలు విని సీటు మీంచి దిగాడు కినీదలో చిన్న సూట్‌కేసుతో నిలబడిన దేవమ్మని చూసి గతుక్కుమన్నాడు తుళ్లిపడి పక్కనున్న మనిషిని చూశాడు బాబుగారుకాదు నల్లగా వున్నాడు కళ్లకి జోడు రింగుల క్రాపు – కళ్లాలాల్చి – నోట్లోకిళ్లీ – దొంగకోళ్ల కొట్టేవాటంగా అనిపించింది దాసుకి దాసుకి


ప్రతి ఇంటా తప్పక వుండవలసిన

## అపూర్వ గ్రంథాలు!

★ శ్రీ వాల్మీకి రామాయణము — వచనము
ఎనిమిది భాగములు రు 130–00
★ శ్రీ మహా భాగవతము — వచనము
మూడు భాగములు రు 75–00
★ గానకళా బోధిని–గొప్ప సంగీత గ్రంథము రు 80–00
★ వేమన పద్య రత్నాకరము
2500 పద్యములు–తాత్పర్యంతో రు. 25–00
★ తెలుగు–ఇంగ్లీషు డిక్షనరి రు 75–00
★ వాత్స్యాయన కామసూత్రాలు–బొమ్మలతో రు 15–00
★ గీత గోవిందం–అష్టపదులు–చిత్రాలతో రు 10–00

### శ్రీమదాంధ్ర మహాభారతము వచన కావ్యములు

ఆది సభా పర్వములు–రు 35–00
అరణ్య పర్వము –రు 40–00
ఉద్యోగ పర్వము –రు 20–00
భీష్మ పర్వము –రు 22–00
ద్రోణ పర్వము –రు 35–00
కర్ణ–శల్య–సౌప్తిక స్త్రీ పర్వములు –రు. 50–00
శాంతి సప్తకము–రు.125–00


## బాలసరస్వతి బుక్ డిపో,

**4, సుంకురామశెట్టి వీధి, మద్రాసు-600001.**

ఫోన్ 29868



## క్లియరెన్సు అమ్మకం - ధరల తగ్గింపు




నేషనల్ టూ–ఇన్–వన్ రు. 240/– లకే పన్నులతో సహా ఫ్యాక్టరీ నుండి కొనుగోలు చేయవచ్చును నేషనల్ జపాన్ మోడల్ టూ–ఇన్–వన్ అతి చక్కనైన కాబినేట్‌లో అమర్చబడినది ఆటోస్టాప్ ఏ.సి. బ్యాటరీ సిస్టమ్ కలదు మొదటి 100 ఆర్డర్లకు ఉచితంగా ఒక రిస్టువాచి కూడా పంపబడును నేడే మీ ఆర్డరు పంపుటకు త్వరపడండి

ఇంగ్లీషులో వి.పి పార్శిల్ కొరకు వ్రాయండి

**GOOD LUCK CO., (W I)**

**136, New Layalapur, DELHI-110051.**




కడుపులో గాబరాగా అయింది పోరీ వాళ్ళ ఆడాళ్ళెవర్కైనా యిప్పుడతారేమో అనిపించింది అతని కేదో తెలియకుండానే తెలిసిపోతోంది ఆయమ్మ తనని చూస్తుందేమోనని ముఖం మీంచి తువ్వాలు పాగా చుట్టాడు దొంగ కొళ్ళగాడు బేరమేమీ ఆడలేదు ఎగిరి రిక్షాలో పడ్డాడు ఆమె అతని పక్కన

ఏది లేనట్టు రిక్షా కదిలింది

దాసుకి విపరీతమైన నిస్సత్తువ ఆవహించింది తనెందుకు బేరం ఒప్పుకున్నానా అని కంగారు మొదలైంది

వేపమ్మ అతన్ని గుర్తించే స్థితిలో లేదు ఆమె కసలు అతను తెలియనే తెలియదు

నగలేమైనా తెచ్చావా

ఆ తెచ్చాను

సర్టిఫికెట్లు అన్నీ వున్నాయా

ఆ వున్నాయి

మరేం భయం లేదు

నచ్చేరూ మరి చెరువైనట్లు — మరేదో జరిగినట్లు రామదాసు వొళ్ళంతా కారం రాసినట్లు కంపరంగా విరవిరలాడిపోయింది –

ఎల్లుండి పదిలి వచ్చేస్తున్నాను ఆమె గుసగుస – అతనేదో సముదాయిస్తున్న ధ్వని

దాసుకి కొంత్రించి వుమ్మాలనిపించింది ఇన్నాళ్ళూ తను వేపమ్మ అనుకున్నామె దయ్యంలా కనిపించింది సంసారిక పత పురుగులా అనిపించింది చదువు సభ్యతలు లేని దాసుకి ఈ చదువులన్నీ తగలెట్టాలనిపించింది ఎప్పుడూ బతిమాలుతూ వుండే బాబుగారి ముఖం వాడి కళ్ళకు కట్టింది అందమైన రాక్షసిని వేపమ్మలో చూస్తున్నాడు వాడు –

వాడిలో అసహ్యం పెల్లుబికింది ఒక దీపస్తంభం దగ్గర అకస్మాత్తుగా రిక్షా ఆగింది చీకట్లోంచి వెలుగులోకి వచ్చినట్లు దాసనుకున్నాడు

ఏం' ఏమైంది' తొరగా పోని అన్నాయి' రెండు కంఠాలూ ఏకమై

బండి ఎల్లదంట మరో బండి ఎక్కండి అంటూ దాసు ఎటు దిగాడు

ఏం' దొంగకొళ్ళ గొంతులో ఆత్రుత

"నా ప్రాణం బాగోలేదండి

మళ్ళా అతనేదో మాట్లాడబోయాడు

దిగండయ్యా సంసారి అన్నాడు అందులో ఎంతో విష్ణుగు ధ్వనించింది ఏమనుకున్నారో యిద్దరూ దిగి చీకట్లో కలిసిపోయారు

లేచిపోయిన పెళ్ళాం తాలూకు మొగుడు మర్నాడు ఈ సంఘంలో ఎంత అవమానం పొందుతాడో!

ఏం జరిగిందో తెలీని పసిపిల్లలు తల్లి కోసం ఎలా తల్లడిల్లిపోతారో అతనూహించి కలగిపోతున్నాడు అతనికున్న పరిధిలో అతనికి కొన్ని నీతులున్నాయి నియమాలున్నాయి ఆత్మ విమర్శలు న్యాయ నిర్ణయాలు వున్నాయి బయటపడి ఆ భార్యాభర్తలు విడిపోయినా దాసు యింత అసహ్యించుకునేవాడు కాదేమో!

ఆలోచించుకుంటూ ఆవేదన ఎడిపోతూ దాసు యింటివైపు తిరిగాడు అతనెప్పుడూ అలాంటి జంటని బండెక్కించుకోడు

రేత్రంతా రానన్నావుగా అని కళ్ళు నులుపుకుంటూ తలుపు తీసింది దుర్గ

ఏం' పస్తే నకేమైనా అడ్డా? అన్నాడు ఆ మాట చురుక్కుమని తగిలి దుర్గ నిద్రవదిలిపోయింది

ఏం దయ్యాయి – జోరుమీదున్నావు అంది కుండలోంచి మంచి నీళ్ళు ముంచుతూ--

దాసేం మాట్లాడలేదు మంచి నీళ్ళందుకున్నాడు దుర్గకేం అర్థం కాలేదు కాస్సేపాగి బేరాలేం కుదరల్లేదా అంది దాసేం మాట్లాడలేదు

మీ వేపమ్మగార్నెక్కించుకుని వక్కర్లు కొట్టక పోయ్యావో డబ్బులు రాలేయి అంది చిర్నవ్వుతో

ముయ్యేహె నోరు అది దేవమ్మకాదే దయ్యం ఆయమ్మ కాలెడితే డబ్బులొచ్చినా అయి మన కొద్దులే"అన్నాడు విసురుగా

దాసు వింత మాటలు దుర్గకి అర్థం కాలేదు కళ్ళమీదకి నిద్రముంచుకొస్తుంటే, మొగుడి పక్కనే జేరి ముసుగు తన్నేసింది □